సిరిమాను సంబరం


రాజీవ్ క్రీడా మైదానంలో బాణసంచాను తిలకిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ, ఇతర ప్రజాప్రతినిధులు

ఉత్తరాంధ్రుల ఇలవేల్పు, భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం వైభవంగా సాగింది. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంది. మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ ఎం.దీపిక, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, పులివేషాలు, తప్పెటగుళ్లు, బాణసంచా, విశేష వేషధారణలతో నగరంలో సందడి నెలకొంది.

– సాక్షి, విజయనగరం


ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ ఎం.దీపిక


సిరిమానోత్సవాన్ని తిలకిస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ సురేష్‌బాబు


వన్‌టౌన్ సీఐ వెంకటరావుకు సూచనలు చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి


కోట వద్ద పులివేషాల పోటీలు


అమ్మవారి పాలధార పట్టుకు వెళ్తున్న పూజారి


జాలారి వేషధారణలో అలయ పూర్వ ఈఓ భానురాజా


మొక్కు చెల్లించుకుంటున్న భక్తుడు


బాణసంచా వెలుగులు


వృద్ధుల సేవలో సేవాదళ్


ఆకట్టుకున్న వేషధారణలు


డప్పు వాయిద్యాలు


తప్పెటగుళ్ల కళాకారుల విన్యాసం

క్లుప్తంగా

సారిపల్లిలో పైడిమాంబ ఉత్సవాలు


ఘటాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని సారిపల్లి గ్రామంలో శ్రీపైడితల్లమ్మ ఉత్సవాలను గ్రామస్తులు మంగళవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. విజయనగరం శ్రీపైడిమాంబ ఉత్సవాల సమయంలో గ్రామంలో కూడా అమ్మవారికి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామస్తులు తెలిపారు. మహిళలు ఘటాలతో ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పైడితల్లి పండగ సందర్భంగా ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

భక్తుల సేవలో స్వచ్ఛంద సంస్థలు


వృద్ధురాలిని వీల్‌చైర్‌లో ఆలయం వద్దకు తీసుకువస్తున్న ఎన్‌వీవీ వలంటీర్ విశాలే

విజయనగరం టౌన్: పైడితల్లి అమ్మవారి సిరిమాను జాతరను తిలకించేందుకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పలు స్వచ్ఛంద సంస్థలు, పోలీస్ సేవాదళ్ సభ్యులు సేవలందించారు. ఉదయం నుంచి క్యూలో బారులుతీరిన భక్తులకు 'నా ఊరు విజయనగరం' స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఈశ్వర్ కౌశిక్ మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు, బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కొడువగంటి వారి వీధిలో భక్తులకు న్యాయవాది బొద్దు సత్యనారాయణ బిర్యానీ, స్వీట్ పొంగల్‌ను అందజేశారు.

ఉత్సవంలో అగ్నిమాపక సేవలు భేష్


అస్కా లైట్ల వెలుగులో సిరిమాను తిరిగే కోఆపరేటివ్ బ్యాంక్ రోడ్డు

విజయనగరం క్రైమ్: సిరిమానోత్సవంలో అగ్నిమాపక శాఖ అధికారులు అస్కా లైట్లను సకాలంలో అందుబాటులోకి తీసుకొచ్చారు. సిరిమాను రెండో సారి తిరిగే సమయానికి లైట్లను వెలిగించారు. విద్యుత్ లైన్లను ఎక్కడికక్కడ నిలుపుదల చేయడంతో పరిసర ప్రాంతాలలో ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అగ్నిమాపక శాఖ అధికారులు ఏర్పాట్లు చేయడంలో సఫలీకృతులయ్యారు. జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి రామ్‌ప్రకాష్, పట్టణ అగ్నిమాపక అధికారి సోమేశ్వరరావు పర్యవేక్షణలో నాలుగు అగ్నిమాపక కేంద్రాల నుంచి స్టేషన్ ఫైర్ అధికారులు, సిబ్బంది సేవలందించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

డెంకాడ: డెంకాడ, పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లో బుధవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ విజయనగరం ఎస్‌ఈ ఎం.లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. 220 కేవీ సబ్‌స్టేషన్, విద్యుత్ లైన్ల నిర్వహణ పనుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు పేర్కొన్నారు.

రాజరాజేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు


అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

బొండపల్లి: దేవుపల్లి గ్రామంలోని రాజరాజేశ్వరీదేవి ఆలయంలో అర్చకులు దూసి శ్రీధర్‌శర్మ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుగ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆలయ ఆవరణలో అన్నప్రసాద వితరణ చేశారు.

సంచార జాతుల అభివృద్ధికి కృషి

కొత్తవలస: సంచార జాతుల అభివృద్ధి మండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని ము నగపాకవానిపాలెం గ్రామానికి చెందిన ఎం.త్రినాథరావు నియమితులయ్యారు. సోమ వారం సాయంత్రం విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు నియామకపత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు జీ.శ్రీనివాసరావు అందజేశారు. త్రినాథరావు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 36 సంచార జాతుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పా రు. తనకు ఈ బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజారోగ్య భద్రతే లక్ష్యం


పూసపాటిరేగ: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మెడికల్ కిట్ అందచేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

- 'జగనన్న ఆరోగ్య సురక్ష'తో గ్రామస్థాయిలో సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు
- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

పూసపాటిరేగ: ప్రజల ఆరోగ్య భద్రతే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని పూసపాటిరేగ-2 సచివాలయం పరిధిలో మంగళవారం నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరాన్ని ఆయన సందర్శించారు. శిబిరం వద్ద ఏర్పాట్లను పరిశీలించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఈ శిబిరంలో 437 మంది వైద్య సేవలు పొందారు. కంటి వెలుగు పథకం కింద కంటి పరీక్షలు చేయించుకున్న వృద్ధులకు ఉచితంగా కళ్లద్దాలను అందజేశారు. శిబిరం వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లోని ప్రతీ కుటుంబం వద్దకు వైద్యులను పంపించి స్వల్ప, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. విద్య, వైద్యరంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆస్పత్రులు ఆధునీకరించడంతో పాటు గ్రామస్థాయిలోనే మెరుగైన వైద్య సేవలు అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ.. సుపరిపాలన అందిస్తున్న సీఎం జగన్‌ను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మహంతి కల్యాణి, జెడ్పీటీసీ మహంతి సీతాలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు ఎన్.సత్యనారాయణరాజు, అల్లాడ రమేష్, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధిలు మహంతి జనార్దనరావు, టొంపల సీతారాం, మహంతి లక్ష్మణరావు, ఎంపీడీఓ ఎం.రాధిక, వైద్యాధికారి రాజేష్‌వర్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ సురక్షితంగా ఉండాలనే..

భోగాపురం: ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని అమలుచేస్తున్నారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండలంలోని సవరవిల్లి గ్రామ సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరాన్ని వారు ప్రారంభించారు. శిబిరంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పాడ అనూషరెడ్డి, సర్పంచ్ ఉప్పాడ విజయభాస్కరరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పట్నా తాతయ్య, సచివాలయ కన్వీనర్లు పడాల శ్రీనివాసరావు, పోతిరెండి గోపి, ఎంపీడీఓ అప్పలనాయుడ, ఈఓపీఆర్డీ సురేష్, తదితరులు పాల్గొన్నారు.


భోగాపురం: సవరవిల్లి ఆరోగ్య సురక్ష శిబిరంలో రోగులకు మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనాయుడు


భోగాపురం: సవరవిల్లి ఆరోగ్య సురక్ష శిబిరంలో అందిస్తున్న వైద్యసేవలను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ సురేష్‌బాబు

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళి


వల్లభాయ్ పటేల్ చిత్రపటం వద్ద సమైక్యతా ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీడీఓ, సిబ్బంది


విజయనగరం క్రైమ్: పటేల్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పీటీసీ ప్రిన్సిపాల్ ఆనందబాబు

డెంకాడ: జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిషత్ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఎంపీడీఓ డీడీ స్వరూపారాణి, కార్యాలయ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశాన్ని సమైక్యంగా ఉంచేందుకు ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. అనంతరం జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేశారు.

ఘనంగా రాష్ట్రీయ ఏక్తదివస్

విజయనగరం క్రైమ్: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని పీటీసీలో నేషనల్ యూనిటీ రన్‌ను మంగళవారం నిర్వహించారు. పీటీసీ ప్రిన్సిపాల్ టి.ఆనందబాబు ఆధ్వర్యంలో పటేల్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం యూనిటీ రన్ నిర్వహించారు. పటేల్ స్ఫూర్తితో పోలీస్ సిబ్బంది ప్రజల రక్షణతో పాటు ఐకమత్యానికి తగిన విధంగా సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పీవీ అప్పారావు, డీఎస్పీ సీహెచ్ రామారావు, ఏఓ టి.భవానీ, సీఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

శరవేగంగా వాణిజ్య సముదాయ నిర్మాణం



- రూ.78 లక్షలతో 14 దుకాణాల నిర్మాణం

కొత్తవలస: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ వారపు సంత స్థలాన్ని ఆనుకుని కె.కోటపాడు రోడ్డులో నిర్మిస్తున్న వాణిజ్య సముదాయం పను లు శరవేగంగా సాగుతున్నాయి. వాణిజ్య సముదాయం పనులు పునాదులు దాటి ఫిల్లర్ల స్టేజ్‌లో ఉన్నాయి. రూ.78 లక్షల అంచనా వ్యయం తో 14 దుకాణాలను నిర్మిస్తున్నట్లు పంచాయతీరాజ్ డీఈ సీహెచ్.స్వామినాయుడు తెలిపారు. ఈదుకాణాలను అద్దెలకు ఇచ్చేందుకు ఔత్సాహి కుల నుంచి రూ.40 లక్షలు డిపాజిట్ల రూపంలో వచ్చాయని ఆయన చెప్పారు. మూడు నెలల్లో నిర్మాణ పనులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు.

పైడితల్లి జాతరలో కార్పొరేషన్ యంత్రాంగం


అమ్మవారి సిరిమాను సంబరంలో పారిశుద్ధ్య చర్యల్లో సిబ్బంది

విజయనగరం: మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించిన విజయనగరం ఉత్సవాలు, పైడితల్లమ్మవారి జాతర మహోత్సవంలో విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ యంత్రాంగం సంతృప్తికర సేవలందించింది. ఉత్సవాల నిర్వహణలో కీలకమైన పారిశుధ్య నిర్వహణపై కార్పొరేషన్ కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. అదనంగా తాత్కాలిక సిబ్బందిని నియమించి అమ్మవారి ఆలయ పరిసరాలతో పాటు 13 వేదికల్లో నిర్వహించిన ఉత్సవాల వద్ద నిరంతర పారిశుధ్య చర్యలు చేపట్టారు. మంగళవారం జరిగిన అమ్మవారి సిరిమానోత్సవంలో భాగంగా సిరిమానుకు భక్తులు సమర్పించే పసుపు, కుంకుమ, అరటిపళ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయటంతో పాటు వ్యాధులు ప్రభలకుండా బ్లీచింగ్ పిచికారి చేశారు. అదేవిధంగా కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సహకారంతో నగరంలోని 20 ప్రాంతాల్లో ఉచిత మంచి నీటి సరఫరా కేంద్రాలను ఏర్పాటు చేసి నగరానికి వచ్చిన భక్తులకు, సందర్శకులకు తాగునీరు అందించారు. రూ.2.75 లక్షలు వెచ్చించి 24 ప్రాంతాల్లో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. అందరి సమన్వయంతో విజయనగరం ఉత్సవాలు, అమ్మవారి జాతర మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించామని కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడు పేర్కొన్నారు. ఇందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు.

వైద్యసేవల వివరాలను ఆన్‌లైన్ చేయాలి


యాప్‌లపై అవగాహన కల్పిస్తున్న ప్రోగ్రాం అధికారి మోహన్‌రావు

బొండపల్లి: వైద్య సిబ్బంది తాము నిర్వహించే సేవల వివరాలన్నీ ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో నమోదు చేయాల ని జిల్లా ప్రోగ్రాం అధికారి మోహన్‌రావు సూచించారు. మొబైల్ అకాడమీ, కిలారి యాప్‌ల వినియోగం, సేవలను ఆన్‌లైన్ చేసే విధానంపై దేవుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్‌వైజర్లు, ఆశ కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ రోగులను గుర్తించడం, వారికి అందించే సేవలతో పాటు మందుల వివరాలన్నీ ఈయాప్‌ల్లోనే నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. వైద్యాధికారులు ఝాన్సీ, సత్యవతి, సూపర్‌వైజర్ బి.నారాయణప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.